# పెళ్ళానికో ప్రేమలేఖ

ఆర్వియస్సార్



ఉదయం పది గంటలు కావస్తోంది.

ఆఫీసులో ఒక్కొక్కరే అడుగు పెడుతున్నారు. ధూళితో నిండిన "సీట్ల"ని కొందరు రుమాళ్ళతోను, మరికొందరు కాగితాలతోను "క్లీన్" చేస్తున్నారు.

ఆఫీసు నిండేసరికి దగ్గర దగ్గర పదకొండవుతుంది. అంతదాక ఏవో సోది కబుర్లు చెప్పుకుంటూ కాలం గడిపేస్తారు "స్టాఫ్" అంతా.

ఆరోజు "టాపిక్" లోకి వచ్చిన వ్యక్తి "కొత్త గుమాస్తా" అంటే రెండు రోజుల క్రితమే కొత్తగా "జాయిన్" అయిన గుమాస్తా "విశ్వనాథం."

విశ్వనాథం నిజంగా ఒక విచిత్ర వ్యక్తి. ఏ టైముకి ఆ పని చెయ్యడంలో దిట్ట. "పంక్చుయాలిటీ" పాటించడంలో "షా రెనర్స్" ని మించినవాడు. పొరపాటుని, ఏ పాప కర్మ ఫలితంగానో "ఇండియా" లో జన్మించేడు.

పది గంటలకి ముందే ఆఫీసులో హాజరవుతాడు. అయిదు గంటలు దాటింతరువాత అర నిముషంకూడా ఆగడు. "రిసీవ్" చేసుకున్న కాగితాల్ని అదే రోజు "డిస్పోజ్" చేస్తాడు. "పెండింగ్" అన్న ప్రసక్తి దానికి లేదే "ఫైలు" అతని దగ్గిర వుండే [illegible].

తన పనేదో తను చేసుకుపోయే మనిషి కాని, అనవసరంగా అందరితో అధిక ప్రసంగం చేసే వ్యక్తి కాదు. అందరిలా ఆడవాళ్ళతో మాట్లాడాలన్న చొరవ కాని— వాళ్ళ నాకర్షించాలన్న ఆత్రుత కాని అతనికి లేవు. అసలు

ఆడ పురుగున్న వైపే పోడు. ఒకవేళ పొరపాటున వెళ్ళవలసి వచ్చినా, యీ కాలంలో ఆడవాళ్ళొదిలేసిన ఆ సిగ్గుని తను పుణికి పుచ్చుకుని, తలవంచుకుని వెళ్ళిపోతాడు.

విశ్వనాథం అసలు ఏ రామాయణ కాలంలోనో పుట్టవలసిన వాడు.

అతనిలో యింకొక "విచిత్ర గుణం" వుంది. అతనికి సిగరెట్టు కాల్చే అలవాటు లేదు. అయినా జేబులో ఒక సిగరెట్టు ప్యాకెట్టు, అగ్గిపెట్టె, ఎప్పుడూ వుంచుతాడు.

అవి కాల్చేవాళ్ళు అడుగుతే యివ్వడానికట. నిజమే, మాటికి తొంభై మంది రోడ్డుమీద పోతుంటే అగ్గిపెట్టె అడుగుతారు. అలాగే పరిచయమైతేన తోటి గుమాస్తాలు సిగరెట్టు ఆశిస్తారు.

తరువాత యింకో విషయం ఏం టంటే, "విశ్వనాథం" ఒక్కడూ ఎప్పుడూ "కాంటిన్" కి వెళ్ళడు. తోడుగా ఎవరో ఒకర్ని తీసుకెళ్తాడు. అలా "తోడు" వెళ్ళిన మనిషికయే ఖర్చు తనే భరిస్తాడు.

అందుకే అతనితో అతి సులువుగా పరిచయం పెంచుకున్నాడు "ప్రసాద రావు". చీటికి మాటికి అప్పులు చెయ్యడానికి, విశ్వనాథం అడిగే రకం కాదు గాబట్టి ఎగ్గొట్టడానికేను.

• • •

విశ్వనాథంకి సంబంధించిన తదితర వివరాలు, అతనికి పెళ్ళి అయింది. ఇద్దరు పిల్లలు వున్నారు. కొత్తగా యీ వూరు "ట్రాన్స్ఫర్" మీద రావడం కాబట్టి, పెళ్ళాన్ని, పిల్లల్ని వాళ్ళ పుట్టింటి దగ్గర వుంచేశాట్ట.

విశ్వనాథం సాధారణంగా తనకి కాళీ అయిన సమయంలో ఉత్తరాలు రాస్తుండేవాడు. ఒక రోజు విశ్వనాథాన్ని అడిగేను. అలా వుత్తరాలు ఎవరికి రాస్తూంటావని. మహా సిగ్గుపడి పోయి చెప్పేడు తన శ్రీమతికే రాస్తుంటానని. రెండు రోజులకో సారి వుత్తరం రాయకపోతే ఆవిడ బెంగ పెట్టుకుంటుందట. పిల్లలు "నాన్న", "నాన్న" అని కలవరిస్తారట, అందుకని నడుమ తప్పకుండా రెండు రోజులకో కవరు రాసి పోస్టు చేస్తుంటాడు. అయితే అక్కడినుంచి జవాబులు కూడా అదే విధంగా వస్తాయా? అనడిగేను. అలా రావన్నాడు. అన్నింటికీ కలిపి, ఏ నెల్లాళ్ళకో, ఇరవై రోజులకో, ఒక్క జవాబు వస్తుందన్నాడు. యీ సంగతి మరీ విచిత్రం అనిపించింది.

విశ్వనాథం సాధారణంగా తన పనిలో అజాగ్రత్తగా వుండడు. కాని ఎంత జాగ్రత్తగా వున్నా, మనిషన్న తరువాత పొరపాట్లు ఎప్పుడో ఒకప్పుడు జరిగి తీరుతాయి మనకి తెలియకుండానే.

జరిగిందేంటంటే, విశ్వనాథం

"పుటప్" చేసిన ఓ ఫైలులో "పెళ్ళానికి రాసిన ఓ ప్రేమ లేఖ" వెళ్ళిపోయింది. అది చూసి చదివిన ఆఫీసరు కంగుమన్నాడు. తరువాత విశ్వనాధాన్ని పిలిచి, చివాట్లుపెట్టి గంయ్‌మన్నాడు.

"అలాంటి ప్రేమ లేఖలు ఫైల్లో దోపడమే కాక, పైగా 'పి. యు. సి.' అని ఓ "ఫ్లాగ్" కూడా తగిలిస్తావని చెప్పి, అమాంతం "ఓ లవ్ లెటర్" 'యిష్యూ' చేయించేడు.

దాంతో విశ్వనాథం చెంపలు పడిపోయాయి. పొరపాటు పోయిందని ఒప్పేసుకున్నాడు, ఆఫీసరు ముందు. ఆ రోజు నుంచి అతన్ని అందరూ హాస్యం చెయ్యడం మొదలెట్టేరు. "గురువుగారూ! ఫైల్లో ఓ ప్రేమ లేఖ "పుటప్" చెయ్యగలరు జాగ్రత్త" అని.

అంతవరకు సరదాగావున్న విశ్వనాథంలో ఆ ఒక్క సంఘటన ఎంతో మార్పు తీసుకువచ్చింది, ఇప్పుడు ఎవరితో ఎక్కువగా మాట్లాడం లేదు. మునపటిలా సిగరెట్లు, అగ్గిపెట్టె తన జేబులో వుంచుకోడం మానేశాడు, ఎవరికీ కూడా కాఫీ, టిఫిన్లు యిప్పించటం లేదు. అసలు తనే "కాంటీన్" కి వెళ్ళడం మానేశాడు.

ఎవరితోనూ అసలు మాట్లాడం లేదు. వేళకి రావడం తన పని తను చేసుకుపోవడం. మధ్యలో "లంచ్" కి కూడా వెళ్ళడం లేదు. ఈమధ్య శ్రీమతికి ఉత్తరాలు రాయడం కూడా మానేసినట్టున్నాడు.

మొత్తానికి "విశ్వనాథం" వ్యవహారం అంతా వింతగా వుంది.

ఆరోజు యింట్లో పనుండడంవల్ల ఆఫీసుకి ఓగంట లేటుగా వెళ్ళేను. విశ్వనాథానికి ఒంట్లో బాగులేదుట. అందుచేత నాలుగు రోజులకి శెలవు పెట్టేడు.

ఆ రోజు సాయంత్రం ఆఫీసు నుంచి తిన్నగా విశ్వనాథం ఇంటికి వెళ్ళేను. ఎలాగుందో వొంట్లో చూద్దామని

దగ్గరగా వేసున్న తలుపులు తోసు

---

* ఓ ఆదివారంనాడు సర్దాగా కబుర్లు చెప్పుకుంటూ గడుపుతున్న ఒక అరడజను దంపతుల జంటలు కొంతసేపయాక లోకాభిరామాయణంతో విసుగెత్తి "పెళ్ళికి ముందు ఏ భార్యా భర్తలు ఎలా కలుసుకున్నారు: అన్న టాపిక్ మాట్లాడితే చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుందని అనుకొని అందులో ఒకాయన్ని "మీరు మీ భార్యను ఎలా కలుసుకున్నారు" అని అడగ్గా : ఆయన "నేను కలుసుకోలేదండి. అవిడే నన్ను ఓవర్ టేక్ చేసింది" అని తపీమని జవాబిచ్చాడు.

ఉంటూ లోపలికి ప్రవేశించాను. విశ్వనాథం మంచంమీద ముసుగు బిగించి పడుకుని మూలుగుతున్నాడు.

ఒంటిమీద చెయ్యివేసి చూశాను. చురుక్కుమంది. నాచేతి స్పర్శకి విశ్వనాథం కళ్ళు తెరిచేడు. కూర్చోమన్నట్టుగా సంజ్ఞ చేశాడు.

డాక్టర్ని పిలిచేదా అని అడిగేను.

హీనస్వరంతో చెప్పేడు. "డాక్టరు" రెండు పూటలా వచ్చి చూస్తున్నాడని, మందు పుచ్చుకుంటున్నానని.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సాతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!
DCL-327/1 TG


"వేడి వేడి కాఫీ తాగుతావా?" అని అడిగేను. తలూపేడు. గదిలో వున్న స్టౌ వెలిగించి, కాఫీ తయారు చేసి యిచ్చేను. కాఫీ తాగిన తరువాత కాస్త స్థిమిత పడ్డాడు.

మెల్లిగాలేచి, మంచం మీదే కూర్చున్నాడు. "గురువుగారూ! మీరొక్క చిన్న ఉపకారం చేసిపెట్టాలి. మీరు మా ఆవిడ్ని, పిల్లల్ని, వాళ్ళ వూరెళ్ళి తీసుకు రావాలి. ఈ సమయంలో టెలిగ్రాం యిచ్చినా లాభంలేదు. ఒక్కర్తీ, పిల్లల్ని తీసుకు రాలేదు. మీరు దగ్గరుండి తీసుకొచ్చేరా, మీ మేలు మరువలేను. నాపరిస్థితి చూస్తే, యివాళో, రేపో అన్నట్టుంది. మీరు ఆ మాత్రం శ్రమ తీసుకోవాలి నా గురించి" అన్నాడు ఎంతో నీరసంగా విశ్వనాథం.

"విశ్వనాథం! అవేం మాటలోయ్. రెండు రోజుల్లో జ్వరంపోయి, నిక్షేపంలా తిరుగుతావు. అనవసరంగా బెంగపడకు" అన్నాను.

"లేదు మాష్టారు! నాకలా అనిపించటంలేదు. మీరీ సాయం నాకు చేసి పెట్టండి. రేపు తెల్లవారు యామున బస్సులోనే వెళ్ళండి" అంటూ బ్రతిమాలేడు.

అతని పరిస్థితి చూస్తే జాలివేసింది. సరేనన్నాను. వాళ్ళ వూరికి. ఎంత టిక్కెట్టు అవుతుందీ, ఏ వీధిలో విశ్వనాథం మామగారు వుంటున్నదీ, ఇంటి




ఎద్రసు. సులువుగా, పోల్చుకోడానికి కొన్నిగుర్తులు వివరించేడు విశ్వనాథం.

ఆ రాత్రికి రాత్రే కష్టపడి పెళ్ళానికి ఓ నాలుగు పేజీలవుత్తరం రాసేడు విశ్వనాథం, అంతజ్వరంలోనూ. విశ్వనాథానికి కావల్సిన పళ్ళు, బన్‌రొట్టె, పాలు కొనితెచ్చి, బలవంతాన అవి తినిపించేను.

యింటికెళ్ళి భోజనంచేసి, పక్కబట్టలు, రేపుదయాన్నే ప్రయాణానికి కావలసిన ఓ సంచి, రెండు గుడ్డలు తెచ్చుకుని, విశ్వనాథానికి సాయంగా వాళ్ళింటిలోనే పడుకున్నాను.

విశ్వనాథం వుత్తరంరాసిం తరువాత నిశ్చింతగా పడుకున్నాడు.

తెల్లవారు ఝామున మూడు గంటలకిలేచి, కాఫీపెట్టి. విశ్వనాథానికిచ్చి, నేను త్రాగి, ప్రయాణానికి బయల్దేర బోతూండగా, తను రాత్రి వ్రాసిన వుత్తరం తీసుకోమన్నాడు తలగడ క్రిందనుండి. మరిచిపోకుండా శ్రీమతికి అందజెయ్యమన్నాడు.

మా పెద్దబ్బాయిని విశ్వనాథానికి సాయంగావుంచి బస్సుకి బయల్దేరాను.

బస్సులో కూర్చున్నానన్నమాటే కాని మనసులో అదోలాగుంది. ముఖ్యంగా విశ్వనాథం విషయం తల్చుకుంటూంటే బాధనిపించింది.

గమ్యస్థానం చేరుకుంది బస్సు.

బస్సుదిగి, విశ్వనాథం చెప్పిన గుర్తులు ప్రకారం, వీధి, యిల్లు కనుక్కొని, తలుపుకొట్టేను.

ఓ ముసలాయన, విశ్వనాథం మామగారు అయ్యుంటారు, తలుపు తీశారు.

"నేను మీ అల్లుడు విశ్వనాథం స్నేహితుణ్ణి. అతనికి యిప్పుడు ఒంట్లో ఏమీ బాగులేదు. అందని పెళ్ళాన్ని, పిల్లల్ని తీసుకెళ్ళమని వచ్చేను. యిదిగో ఈ వుత్తరం, విశ్వనాథం, మీ కూతురికి యిమ్మని చెప్పమన్నాడు" అంటూ ఉత్తరం అందించి, టూకీగా నేను వచ్చినపని చెప్పేను.

ఆశ్చర్యమన్నాడు వాక్కాసారిగా విశ్వనాథం మామగారు. ఇంతలో విశ్వనాథం అత్తగారు కాబోలు లోపలి నుంచి వస్తూనే ఏడుపు లంకించుకుంది. నాకేమీ అర్థం కావడంలేదు, వాళ్ళిద్దరూ ఎందుకలా ఏడుస్తున్నారో.

కొంచెం సంబాళించుకున్న తరువాత, ముసలాయన, "ఇంకెక్కడి అమ్మాయిబాబు! విశ్వనాథం భార్య పోయి యిప్పటికి రెండు సంవత్సరాలైంది. అప్పట్నించే విశ్వనాథం అలా మతిస్థిమితంలేని వాడిలా వుంటున్నాడు, అప్పటికి ఈ పరిసరాలకి దూరంగా వుంటేనన్నా పెళ్ళాన్ని మరిచిపోతాడేమోనని. నేనే చెప్పేను యింకో వూరికి "ట్రాన్స్‌ఫర్"కి పెట్టుకోమని, మళ్ళీ పెళ్ళిచేసుకోమని. అయినా అతను మంకుపట్టు వదలలేదు.

"ట్రాన్స్‌ఫర్" అయితే చేయించుకున్నాడు కాని, మరో పెళ్ళిమాత్రం చేసుకోలేదు, మా అమ్మాయినీ మర్చిపోలేదు. పైగా మా అమ్మాయి బ్రతికున్నట్టేవారానికి రెండులేఖలు కనీసం రాస్తుంటాడు, అవి చూస్తుంటే మా గుండెలిలా తరుక్కుపోతూంటాయి. తల్లిలేని ఆ యిద్దరు పిల్లల్ని చూస్తుంటే మరీ బాధ, పిల్లలిద్దరూ యిక్కడేవుండి చదువుకుంటున్నారు.

మేమా యివాళో, రేపో అన్న పరిస్థితిలో వున్నాం, మా తరువాత పిల్లల్ని ఆదుకోడానికేనా ఎవరూలేరు, పిల్లల గురించేనా యింకో పెళ్ళి చేసుకోడు, ఏం చెప్పేది మా బాధలు" అంటూ విలపించేడు ముసలాయన.

మిన్నువిరిగి మీదపడ్డట్టు, పెద్ద విద్యుద్ఘాతం తగిలినట్టు అయింది నా పని. ఏం చెయ్యడానికి వచ్చేను, ఏం వింటున్నాను, విశ్వనాథం జీవితంలో యింతటి అగాధం వుందని, ఎప్పుడూ సరదాగా తిరుగుతూండే వ్యక్తిలో యింతటి విషాదం నెలకొని వుందని కలలో కూడా వూహించలేదు.

"పదబాబూ నేనొస్తాను విశ్వనాథం దగ్గరికి" అని ముసలాయన అన్నారు. కాఫీ, టిఫిను కానిచ్చి, "రిటర్న్ బస్సు"లో మళ్ళా బయల్దేరాను ఆయన్ని తీసుకుని.

బస్సులో అనేక విషయాలు ముసలాయన వివరించేడు, విశ్వనాథం మంచితనం గురించి, తన కూతురి అందం గురించి. కాని అవేవీ నాకు వినిపించడంలేదు, మనస్సంతా కకలావికలంగా వుంది.

ఈ చికాకుకి తోడు బస్సుకూడా అలాంటిదే దొరికింది, మా రోజు బాగులేక మధ్యదారిలో దానికి "రిపేర్" వచ్చింది.

బాగుపడి బయల్దేరేసరికి మరింత ఆలస్యం అయింది.

బస్సుస్టాండులో దిగి నడక సాగించేం. ఈపాటికివిశ్వనాథం మాగురించి ఎదురు తెన్నులు చూస్తుంటాడు, ఈ సరికి జ్వరం తగ్గేవుండాలి.

ముసలాయనకి విశ్వనాథాన్ని చూడాలన్న తహ తహ ఎక్కువగా వుంది.

గబగబా తలుపు తోసుకుని లోపలికి నా కంటే ముందు వెళ్ళిపోయాడు.

జ్వరం తగ్గుముఖం పట్టిన తరువాత మిగిలిన నీరసంవల్ల బాగా నిద్రపట్టేసినట్టుంది, విశ్వనాథం పడుకుని వున్నాడు.

ఒంటి వెచ్చదనం ఎలాగుందోనని వొంటిమీద చెయ్యివేసి చూశాను..... యింకెక్కడివిశ్వనాథం....ఏనాడో తన శ్రీమతిని కలుసుకున్నాడు, స్వర్గంగా తనే స్వహస్తాలతో ప్రేమతో అందిద్దామని.

---

* బళ్ళోకొచ్చి ఏడుస్తూ కూర్చున్న కుర్రాడితో మాస్టారు-

"ఏం నాయనా! ఎందుకు ఏడుస్తున్నావు?"

"నాకు బళ్ళోకెళ్ళడం ఇష్టంలేదండి. ఈ మాట మానాన్నతో అంటే 'అదేం లాభంలేదు. నీకు పదహారేళ్ళొచ్చేదాకా వెళ్ళాల్సిందే' అన్నాడండి. తలుచుకుంటే ఏడుపొస్తోంది."

"నీకు పదహారేళ్ళొచ్చేదాకా నేనేమో నాకు ఏభై అయిదేళ్ళొచ్చేదాకా బళ్ళోకి రాక తప్పదురా నాయనా" అంటూ ఓదార్చారు పంతులుగారు.